***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ఈరోజు (18) సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయం (కాట్రగడ్డ శ్రీనివాసరావు భవన్)లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం జరిగింది. సమావేశంలో సిపిఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు యం.ఏ.గఫూర్, సిపిఐ నాయకులు దోనేపూడి శంకర్, సిపిఐ(యం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు పోలారి పాల్గొన్నారు. మిగిలిన వామపక్ష పార్టీలు తమ ఆమోదాన్ని తెలియజేశారు. సమావేశంలో ఇచ్చిన నోట్‌ని ప్రచురణార్థం/ ప్రసారార్థం పంపుతున్నాము. - జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి, వామపక్ష పార్టీల తరపున.

తేది : 18 జూన్, 2022,

విజయవాడ.

## రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధ చర్యలను ఖండించండి

దేశ ప్రయోజనాలను, రక్షణను ఫణంగా పెట్టే 'అగ్నిపథ్'కు వ్యతిరేకంగా ప్రశాంతంగా ఆందోళన చేస్తున్న నాయకులను, పరామర్శకు వెళ్ళిన వామపక్ష నాయకులను కూడా అరెస్టు చేసి నిర్బంధించడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

విజయవాడలో యువజనులతో సమావేశమవుతున్న యువజన, విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి రాత్రంతా ఒకచోట నుండి మరోచోటకు పోలీసు స్టేషన్‌లకు క్రిమినల్స్‌ను తిప్పినట్టు తిప్పడం గర్హనీయం. అరెస్టయినవారిని ఇంకా విడుదల చేయలేదు. పోలీసులు సెల్‌ఫోనులు లాక్కొని వారిపై దురుసుగా ప్రవర్తించడం తీవ్ర అభ్యంతరకరం. అరెస్టయినవారిని రాత్రి 11 గంటలకు పరామర్శకు వెళ్ళిన నాయకులను, కార్యకర్తలను కూడా నిర్బంధించి అరెస్టు చేయడం అన్యాయం. అరెస్టయినవారిలో సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు, వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.వి.కృష్ణ, డి.కాశీనాథ్, డివైఎఫ్ఐ నాయకులు జి.రామన్న, వై.రాము, ఎస్ఎఫ్ఐ నాయకులు కె.ప్రసన్నకుమార్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎ.రవిచంద్ర, రాష్ట్ర నాయకులు రాజేష్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులేసు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్.గోవిందరాజులు, కార్యదర్శి పృధ్వీరాజు మరికొంత మంది కార్యకర్తలు ఉన్నారు. అరెస్టు చేసినవారిని విజయవాడ నగరానికి దూరంగా కంచికచర్ల, ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌లకు తరలించడం, వారిపై దురుసుగా, అమర్యాదగా ప్రవర్తించడాన్ని ఖండిస్తున్నాం.

అరెస్టయినవారిని ఈరోజు పరామర్శ చేయడానికి వెళ్ళిన రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు, సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావులను కూడా చందర్ల పాడు స్టేషన్‌లో నిర్బంధించి అరెస్టు చేయడం దుర్మార్గం. వయోభారంతో ఉన్నారని చూడకుండా పోలీసులు దురుసుగా ప్రవర్తించడాన్ని నిరసిస్తున్నాము. అరెస్టయినవారినందరిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలి. లేదంటే అరెస్టులను ఖండిస్తూ రాష్ట్రవ్యాపిత నిరసనలకు పిలుపు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాము. దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. అన్ని రాజకీయ పక్షాలు, ప్రజాతంత్రవాదులు అరెస్టులను ఖండించాలని కోరుతున్నాము.

ఇంత తీవ్ర నిర్బంధం చూస్తుంటే దేశ ప్రయోజనాలకు భంగకరమైన కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతున్నదని అర్థమవుతున్నది. ఈ నిర్బంధానికి రాష్ట్ర ప్రభుత్వం సంజాయిషీ ఇవ్వాలి. వైసిపి ప్రభుత్వం అగ్నిపథ్‌పై తన వైఖరిని వెల్లడించాలి. తెలుగుదేశం, జనసేన కూడా తమ వైఖరిని వెల్లడించాలి. దేశ యువత నిరసిస్తున్న అగ్నిపథ్‌ను వ్యతిరేకించాలి.

దేశవ్యాపితంగా నిరసనలు వ్యక్తమవుతున్నా బిజెపి ప్రభుత్వం నిర్బంధ చర్యలకు పూనుకుంటున్నదే తప్ప పున:పరిశీలన చేయకపోవడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా నిరసిస్తున్నాయి.

**సిపిఐ(యం)** **సిపిఐ** **సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ**

**సిపిఐ(యంఎల్)** **యంసిపిఐ(యు)** **సిపిఐ(యంఎల్) లిబరేషన్**

**సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ** **యస్‌యుసిఐ(సి)** **ఫార్వర్డ్‌బ్లాక్** **రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ**